# Inauguration of Summer Vacation Program on Machine Learning - IOT

06.05.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం డా.కె.అమ్ములు సారధ్యంలో సోమవారం **"Machine Learning - IOT"** అనే అంశంపై రెండు వారాల వేసవి శిక్షణా కార్యక్రమాన్ని వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ విభాగంలో రెండు వారాల వేసవి శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆచార్య యెడ్ల సుధాకర్ గారు మాట్లాడుతూ... మెషిన్ లెర్నింగ్ అనేది గొప్ప టెక్నాలజీ అని ఇప్పుడు ప్రపంచం మొత్తం వీటిని ఉపయోగించి అద్భుతాలు చేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలకు పూర్వమే వివిధ దేశాలలో ఈ టెక్నాలజీని ఎలా ఉపయోగించారో తెలియజేశారు. విద్యార్థులు ఈ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమ కన్వీనర్ డా.కె.అమ్ములు గారు మాట్లాడుతూ.. ఈ టెక్నాలజీ నేర్చుకోవడం వలన ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పొందవచ్చని తెలిపారు. నేటితరంలో ఈ టెక్నాలజీని విరివిగా వాడుతున్నారని, ఈ టెక్నాలజీ యొక్క అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం మే 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచలయ్య, డీన్ ఆచార్య సి.లోకనాథరెడ్డి, విభాగాధిపతి డా.వి.కిరణ్‌కుఎమార్, కన్వీనర్ డా.కె.అమ్ములు, శిక్షణా ఇవ్వడానికి విచ్చేసిన సి.హెచ్.ప్రణ్వేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




Department of Computer Science
Prof. SUDHAKAR YEDLA
Prof. S. PENCHALAIAH


Department of Computer Science
Prof. SUDHAKAR YEDLA
Prof. S. PENCHALAIAH